Episode no 34   (Sustainable Procurement)

English: Dr. Arvind Dubey    -                              Let's Nurture Our Future

Telugu: Dr. Krishnakumari Chaganty   -     మన భవితవ్యాన్ని కాపాడుకొందాం

## మన భవితవ్యాన్ని కాపాడుకొందాం

(Signature tune….fades out) (Opening music…….fades out)

**వ్యాఖ్యాత**: మా అభిమాన శ్రోతలైన మీ అందరికీ నా నమస్కారాలు. గత వైజ్ఞానిక రూపకంలో ( రూపకం పేరు) విన్నారు. ఈ నాటి ఈ రూపకం పేరు " మన భవితవ్యాన్ని కాపాడుకొందాం" ఈ రూపకంలో ప్రకృతి వనరులను మన అవసరాలకై వాడుకోవడంలో , అవి భవిస్యత్తులో లుప్తమయ్యే విధాన కాకుండా , నిలకడగా , ఎల్లప్పుడూ, వీలైతే శాస్వతంగా మనకు అందుబాటులోనే వుండేలా సేకరరించు కోగలిగే విధానాల గురించి తెలుసుకొందాం. మిత్రులారా ! మీకు తెలుసు, ప్ర కృతి మనకు ఎన్నెన్ని వస్తువులనిచ్చిందో! అందువల్ల మనమంతా ప్రకృతి మాతకు ఋణపడి వుండాలి .అవునా? కానీ మనం అలా భావిస్తున్నామా? నిజంచెప్పండి. ఆమె మనకి గాలినిస్తోంది, నీటినిస్తోంది, నివాసాలకి నేలని , పంట పొలాలకు సాగు భూమిని, ఖనిజ సంపదని , ఇలా చెప్పుకు పోతూనే వుం డాలి. అడవులు , కొండలు, వృక్ష, జంతుజాలాలు, నదులు, చెరువులు , అన్నీ ఆ మాత మనకిచ్చిన వరాలేకదా! వాటిని మనం ఎలా వాడుకొంటున్నాం? వాటిపట్ల బాధ్యతా యుతంగా ప్రవర్తిస్తున్నామా? వాటిని కపాడుకోవాలనే ఇంగిత జ్ఞా నం వుందా మనకి? వాటిని ఎంతగా దూబరా చేస్తున్నామో మీకూ తెలియని సంగతి కాదు ? బాధ్యాతా రహితమైన మన అలవాట్లు ఇలాగే కొనసాగితే ఏమవుతుందో ఆలోచిం చారా? ఒకానొక రోజున ప్రకృతి ప్రసాదించిన ఈ వనరులేవీ వుండవు. భావితరాల వారికి మనమేమిటి అందివ్వబోతున్నామో ఒక్క క్షణం ఆలోచించండి. వనరులను మనంవాడుకొంటూ వుంటే అవి , తరిగిపోతూ వుంటాయి కనక ప్రకృతి మాత ఆ నష్టం నుండి తేరుకొని మళ్ళీ భర్తీ చేయాలి కదా అంటే ఆమె తిరిగీ సృజన చేయాలి . అందుకామెకి కొంత సమయం పడుతుందికదా! అందువల్ల అందుకు సరిపడినంత సమయం ఆ తల్లికి లభించే టట్టుగా చూసుకొం టూ, చాలా జాగ్రత్తగా మనం సహజ వనరులను వాడుకోవాలి. అవునా ! .

------------ సంగీతం ……. మార్పు……

వ్యాఖ్యాత: రూపకంలో కి ప్రవేశించేముందు ఇందులో పాల్గొంటున్నా పాత్రలను పరిచయంచేస్తాను.

1. మేధ : B.Sc.చదువుతున్నాది.
2. వివేక్ : intermediate చదువుతున్నాడు
3. చంద్రిక : వీరి తల్లి , చదువుకొన్న ఇల్లాలు
4. సుధాకరం : వీరి తండ్రి డిగ్రీ కళాశాలలో ఆచార్యుడు. ఈ కుటుంబం చంద్రిక సోదరుడు దివాకరం ఇంటికి వస్తారు
5. దివాకరం: అరుణా చల ప్రదేశ్ లోని ఇటానగర్ లో మిలటరి వైద్యశాల లో వైద్యుడు.
6. డినేష్ ఖాండూ : ' నేచర్' అనే స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు

మనం దివాకరం వైద్యుని గదిలోకి తొంగి చూద్దాం , వారి సం భా షణలము విందాం

........................................ సంగీతం ............................

**దివాకరం:** ఈ మందులు రాసాను. ప్రక్కనున్న ఫార్మసి లో దొరుకుతాయి , మూడురోజులు వేసుకో. అయ్యాక మళ్లీ రా , తరువాత ఎవరమ్మా! రండి ( బెల్ మ్రోగుతుంది)

**మేధ , వివేక్** : ( ఒకేసారి) అమ్మయ్యా! దివాకరం మామయ్యా! ఎలగైతేనేం! ఇప్పటికి మీ ఇల్లు చేరుకొన్నాం

**దివాకరం:** రా రా, వివేక్ , రా మేధా , ఏరీ మా అక్క చం ద్రికా, సుధాకరం బావగారు ఏరీ?

చం ద్రికా, సుధాకరం: దివాకరం ! ఇదిగో వాస్తున్నాం. మీ కన్నా మేమే ముందెళతాం అంటూ పిల్లలు పరిగెట్టుకొంటూ వచ్చారు

దివాకరం: బాగున్నావా అక్కా! బావగారూ నంస్కారం!

చం ద్రిక: బాగున్నాం తమ్ముడూ!

సుధాకరం : దివాకరం, నువ్వివాళ చాలా బిజీగా వున్నట్టున్నావే .. మరి...

వివేక్ : అయితే ఈరోజు అడవికి వెళ్లడం కుదరదా మామయ్యా?

దివాకరం: నాకు సహాయంగా మరో డాక్టర్ గారు పనిచేస్తున్నారు. వారొస్తారు. వారు రాగానే మనం అడవికి వెళదాం.

వివేక్ : అలాగే!

దివాకరం: డినేష్ ఖాండు గారిని కూడా మనతో పాటూ రమ్మన్నాను, అదిగో మాటలో వారు రానే వచ్చారు !

ఖాండు : నమస్కారం డాక్టర్ గారూ

దివాకరం: వీరు డినేష్ ఖాండు. 'నేచర్' అనే స్వచ్చంద సంస్థను నడుపుతున్నారు. వీరి సంస్థ పరిసరాల నిత్యత్వాన్ని సాధించే పనులలో నిమగ్నమై వుంటుంది. ఖాండు గారు హిందీ లోనే కాదు, తెలుగులో కూడా చక్కగా మాట్లాడుతారు

మేధ , వివేక్ : ( ఒకేసారి) ఖాండు మామయ్య గారూ నమస్కారమండి.

దివాకరం: ఖాండు జీ ! ఈమె నా అక్క చంద్రిక , వీరు మా బావగారు- సుధాకరం . వీరి కొడుకు వివేక్ కూతురు మేధ

ఖాండు : హలో ! మీకు అరుణాచల్ ప్రదేశ్ నచ్చిందా?

చంద్రిక: ఓ .. చాలా అందమైన ప్రదేశం. సహజ సౌందర్యం తో నన్ను బాగా ఆకట్టుకొంది.

దివాకరం:  మేధా! వివేక్ , చంద్రికగారూ, బావగారూ  మీరిలా ఈ ప్రక్కగదిలోకి ఖాండూ గారితో కలసి  వెళ్లి మాట్లా డుకొంటూ వుండండి.  ఇక్కడ నాపని పూర్తిచేసుకొని వస్తాను.

(   సంగీతం  క్రమంగా తగ్గుతూ ...... )

దృశ్యం :  2

...................... ప్రారంభ  సంగీతం  ..........................

స్థలం: Dr. దివాకరం గారి గదికి ఆనుకొన్న  మరిఒక గది

(Dr. దివాకరం గారి  గదికి  వీ రి మాటలు కొంత వినిపిస్తూవుంటాయి.       )

వివేక్  :  ఖాండు  మామయ్యగారూ!  డాక్టర్  దివాకరం మామయ్యగారి గదిలో  చాలా మంది రోగులు ఒక చెయ్యి, లేదా ఒక కాలుతో  వున్నవారిని చూసాను ....

ఖాండు : ఓ వారా!  వాళ్లు  చేపలు పట్టెవాళ్లు.

మేధ :( ఆశ్చ ర్యం గా ) చేపలు పట్టడానికీ  అంగ వైకల్యానికీ  సంబంధం ఏమిటీ?

ఖాండు : వారంతా ప్రమాదాలకు గురైనవారు.సాధారణంగా చేపలుపట్టేటప్పుడు  ప్రమాదాలలో చిక్కుకొనిపోవడం వల్ల అవిటి వారవుతారు.

మేధ : చేపలు పట్టేటప్పుడా! అదెలా?

ఖాండు :  ప్రే లుడు పద్ధతిలో చేపలను పొట్టడాన్ని  ఇంగ్లీషులో బ్లాస్ట్ ఫిషింగ్ (  “Blast fishing”)అంటారు. అప్పుడు  ఈ ప్రమాదాలు  జరుగతాయి ఈ విధానాన్ని ఇక్కడ వాడుతూ వుంటారు.

మేధ :అంటే ఏమిటి ఖాండూ మామయ్యా?

ఖాండు : ఇది చాలా సులువు గా చేపలు పట్టె విధానం  , కానీ ఇది  అక్రమమైనది. .

సుధాకరం:  సులువుగానా !   అయినా అక్రమమా ?

ఖాండు: అవును  సుధాకరం గారూ.  వీరిక్కడ  వారిళ్ల ళ్లో తయారుచేసుకొనిన  లేదా ముడి డైనమైట్ , ఇంకా అటువంటి  ప్రేలుడు పదార్ధాలను  చేపలు పట్టడానికి  వాడుతారు.

చం ద్రిక:   అదెలా?

ఖాండు :  చంద్రిక గారూ!   వాళ్లు  ప్రేలుడు పదార్ధాలని  నదులలోకి , చెరువలోకి విసురుతారు.అవి నీటి అడుగున ప్రేలిపోతాయి. .

మేధ : అప్పుడు ఏమౌతుంది?

ఖాండు : నీటిలో ప్రేలుడు వల్ల జనించే తీవ్రమైన గాలి, దానివల్ల ఆఘాత అలలు- shock waves నీటి అడుగున పుడతాయి. .

నాగుబాబు: ఆఘాత అలలు అంటే ?

ఖాండు : చెపుతాను. చేపల శరీరంలో గాలితో నిండిన ఆశయం ఒకటి వుంటుంది. దానిని swim bladderఅంటారు మనం చేపల ఈతాశయం అనవచ్చు . దీని వల్లే అవి నీటి అట్టడుగున, నీటి ఉపరితలం మీద కూడా తేలుతూ ఈద గలుగుతాయి.

మేధ : అవునూ, .

ఖాండు :అకస్మాత్తుగా ఏరపడ్డ ఈ ఆఘాత అలల్ వల్ల వాటి ఈతాశయము బద్దలయి ఒక్కసారిగా నెత్తురు భారీగా బయటకి చిమ్ముతుంది. ఉన్నపాటున హటాత్తుగా చచ్చి పోతాయి. ఇలా చచ్చిపోయిన చేపలు నీటి అడుగుకి చేరడమో లేదా నీటిపైకి తేలడమో జరుగుతుంది.

వివేక్ : ఎంత దారుణం!

ఖాండు : అప్పుడు వాటిని సులభంగా ఏరుకొంటారు

మేధ : ఈ విధానంవల్ల వాళ్ళు ఎలా అవిటి వారవుతారు ?

ఖాండు : వాళ్లు స్థానికంగా తయారై య్యే ముడి ప్రేలుడులను వాడుతారు. ఒక్కోసారి అవి వారి చేతులో వుండగానే ప్రేలిపోతూ వుంటాయి.

చంద్రిక: ఖాండు గారూ!ఈ పద్దతిని అక్రమవిధానం అని ఎందుకన్నారు. చేపలు పట్టడం మత్యకారుల జీవన వృత్తికదా!

ఖాండు : అవును అది అక్రమమే చంద్రిక గారూ ! ఎందుకటే ఇది పరిసరాలకు హాని కలిగించే పద్ధతి. అందువల్ల చాలాదేశాలు blast fishing, cyanide fishing, trawling పద్ధతి చేపల పట్టడాన్ని అక్రమమని ప్రకటిస్తూ , నిషేధించాయి.

మేధ :ఎందుకు?

చంద్రిక: ఈ పద్ధతులలో పెద్దచేపలే కాక చిన్న చిన్న చేపలు, ఇతర జల జీవాలూ కూడా చ్చిపోతాయి. ఇలా పట్టుబడిన జీవాలను ఉపవేట -- bye-catch.అంటారు కదా ఖాండు గారూ ! అవి ఉద్దేశపూర్వకంగా వేటాడి పట్టుకొన్నవి కావు కదా!

ఖాండు : అవును చంద్రిక గారూ! ఇవి మత్స్యకారులకవసరంలేనివి. అందువల్ల వాటిని ఒడ్డున వదిలి వేస్తారు . ఇవి నీటిని, పరిసరాలను విపరీతంగా కలుషితంచేస్తాయి.

సుధాకరం: సముద్రంలో ని పగడపు గట్టుదిబ్బలు - coral reefs- వుంటాయికదా. వాటికి కూడా ఇవి పాడుచేస్తాయికదా!

ఖాండు :  అవును, ఆ నష్ట మూ వుంది, అంతేకాకా  ఈ పద్ధతిలో చిన్న చేపలు కూడా  పెద్దావాటితో పాటూ  చచ్చి పోతూ వుంటాయి కనక  రోజురోజుకీ చేపల సంతతి  తగ్గిపోతూ వుం టుంది.  మత్స్యకారులకు దొరికే పెద్దచేపల సంఖ్య  క్రమేణా తగ్గిపోతుంది.

వివేక్  :  సైనైడ్ ఫిషింగ్  అంటే ఏమిటి?

ఖాండు : మనం ఇళ్లల్లో  పెట్టుకొనే  చేపల గాజుతొట్టెలో--  aquarium--  లో కి  ఆరోగ్యంగానూ  అందంగానూ  వున్న చేపలను అవి బతికివుండగానే  పట్టుకోవాలిగా!  అందుకు సోడియమ్  సైనేడ్  ను  నీటి  ఉపరితలం మీద  చిమ్ముతారు  . ఈ రసాయనం  చేపలు స్పృహ  తప్పి పోయాలా చేస్తుంది. అప్పుడు చేపలు  నీటిమీద తేలుతూ వుంటాయి.అలాగ్గా వాటిని  పట్టుకోడాన్ని Cyanide fishing  అంటారు .

సుధాకరం :  కాని  ఈ పద్ధతిలో కూడా చిన్ని చిన్ని చేపలు,  ఇతర సముద్ర జివాలు కూడా చనిపోతాయిగా!

ఖాండు :  అందుకు సందేహమా  సుధాకరం గారూ!  అంతేకాదు ఈ సైనేడ్ పద్ధతి  సముద్రంలోని పగడాల గట్టు దిమ్మలకి కూడా చెరుపు చేస్తుంది. అందుచేత  చాలా దేశాలలో ఈ పద్ధతిని నిషేధించారు.

నాగుబాబు: మరి trawling  అన్నారూ? అదేమిటి?  అది  చేపల్ని పట్టే  మరో  పద్ధతా?

ఖాండు :  నీటిలో ఈడుస్తూ  చేపలను పట్టే  పెద్దమూతిగల  గోతాం వలని  ఇంగ్లీషులో(  trawl)  ట్రాల్  అంటారు .ఇది నీటిలో ప్రయాణిస్తున్న  పడవ, లేదా నావ  అడుగు భాగానికి  కట్టి వుంటుంది.  అలా  చేపలనుపట్టే పెద్దగోతాంవలను నీటిలోఈడ్చుకు పోయే పడవను fishing trawler. అంటారు ఈ వల సముద్ర అట్టడుగు కి లేదా , అంటకంటే కాస్త పైదాకా వేళుతుంది.

నాగుబాబు: తెలిసింది, ఇలా చేపలు పట్టడాన్ని trawling అంటారు .

సుధాకరం :     ఈ పెద్దా గోతాంవలలను  ఈ పడవలు  నీటిలో లాక్కొనిపోతూ వుంటాయి  కనక  ఈ పద్ధతిని  dragging ఈడ్చుకుపోవడం అని కూడా అంటారనుకొం టూ,   అవునా  ఖుందూ గారూ !

ఖాండు :   అవును సుధాకరంగారూ! మత్స్య కారులకు  ఉపయోగపడే  పెద్ద చేపలతో పాటు, ఈ పద్ధతిలో కూడా  చాలాసముద్ర జీవాలు, చిన్ని చేపలు, చిన్నచిన్న  చేపలూ  అదనంగా  వలలో చిక్కు కొని వస్తాయి.  చెప్పనుగా! ఇలా వచ్చిన  వాటిని ఉప వేట –'  బై కాచ్ '   అంటారని .  మత్స్య కారులు  వీటిని సముద్రపుటొడ్డున వదలి వెళ్లిపోతారు. దీనివల్ల  భారీ  కాలుష్యం , వృ క్ష, జంతుజాలాలు చనిపోవడమేకాదు,  క్రమంగా చేపల సంతతి తగ్గిపోవడం  వుంటుంది.

చంద్రిక: అవును  ఖాండు  గారూ ! బాగా చెప్పారు !

ఖాండు :  చంద్రిక గారూ!   చేప  మాంసం  సులభంగానూ తేలికగానూ   అరిగిపోయే ఆహారంగా  చెప్పుకొటాం.మన భారత దేశంలోనే కాదు,  చాలాదేశాలలో  ఎక్కువ మంది ప్రజానీకం  పోషకాహారంకోసం చేపలను తింటారు.

సుధాకరం : అవును , కానీ, ఈ పద్ధతిల చేపల వేటలో పెద్ద చేపల్తో పాటూ చిన్న చేపలు కూడా పట్టుపడిపోతూ వుండడంవ ల్ల మాంసాహారుల ఆహారమైన పెద్ద చేపలు నానాటికీ తగ్గిపోతూ వుంటాయి.

ఖాండు : అందుకే ఒక చోట చేపలను పట్టిన తరువాత తిరిగీ మరో విడత, మరో విడత లో అక్కడే పట్టకుండా చిన్న చేపలు పెద్దవయి, అవి సంతానాన్ని వృద్ధి చేసేదాకా తగినంత వ్యవధి ఇచ్చిన తరువాతే ఆచోట మళ్ళీ చేపల పట్టడం చేపట్టాలని మేము చెపుతూవుంటాం.

సుధాకరం : అలా నీటిలో చేపల వ్యుత్పత్తి నిలకడగా, మనకు అవి అవసరమైనంత మేరకు సతతమూ వుండేలా చూడగలుగుతాం

చంద్రిక: దీనినే - sustainable procurement of the fishes' నిలకడైన చేపలసేకరణ' అంటారు అవునా?

ఖాండు : అవును చంద్రిక గారూ ! ప్రస్థుతం అదే మన అందరికీ తక్ష ణ కర్తవ్యం

సుధాకరం : నిజానికి ప్రతీ సహజవనరునీ నిలకడగా అందరికీ సతతమూ లభ్యమయ్యే విధాన సేకరించుకొవాలి.

ఖాండు : మేము చేపలవలలలో కన్నాలు తగినంత పెద్దవిగా వుండాలనీ, అప్పుడు చిన్న చిన్న జీవాలు కన్నాలలోంచి తిరిగి నీటిలోకి జారిపోతాయని చెపుతాం.

మేధ : అవును అలా అయితే చేపల సంతతి వృద్ధి చెందుతూ వాటి జనాభా సగటున నిలకడగా వుంటుంది.

ఖాండు : మా సంస్థ ఇటువంటి అక్రమ చేపలు పట్టె విధానాల విషయమై చాలా కఠినమైన చట్టాలు, తీవ్రమైన శిక్షలు వుండాలని బహిరంగంగా ప్రతిపాదిస్తాం. మత్యకారులకు సాంకేతికంగా , ఆర్థికంగా సహాయపడుతూ వారికి ప్రకృతిమాతతో సామరస్యంగా , స్నేహపూర్వ క విధానాలలో చేపలు పట్ట డడం గురించి శిక్షణ ఇవ్వాలని చెపతాం .

సుధాకరం :మన దేశంలో ఇటువంటి చట్టాలు వున్నాయి కానీ వాటిని ఖచ్చితంగా అమలుపెడుతున్నట్టులేదు.

(Dr. దివాకరం గదిలోకి వస్తారు )

Dr. దివాకరం: బావగారూ, క్ష మించండి, కొంత మంది రోగులను పరీక్ష చేసి మందులిచ్చి వచ్చేసరికి ఆలశ్యం అయింది. ఖాండూ గారి తో మీకు బాగా ఊసుపోయి వుండాలే!

మేధ : ఓ చాలా బాగా ! ఖాండుగారు బాగా చదువుకొన్నా వారు . వారితో బాతాఖానీ మాకు ఆసక్తికరంగా వుంది.

ఖాండు : ఏమంత చెప్పుకోదగ్గ కబుర్లేమీ కావులెండి డాక్టర్ గారూ, మా సంస్థ గురించి వారికి కొంచం వివరించాను. ఇప్పుడు మీరు ఖాలి యేనా?

Dr. దివాకరం: లేదు ఖాండూ! నా సహ వైద్యుడు ఈరోజు రాలేదు . మీరు నాకొక ఉపకారం చేసిపెట్టగలరా?

ఖాండు : మీరు ఆదేశించండి డాక్టర్, నేను నిర్వర్తిస్తాను ?

Dr. దివాకరం: నా సోదరి కుటుంబాన్ని అడవికి తీసికెళ్లి అక్కడి విశేషాలు వారికి చెప్పండి. నా జీప్ పట్టికెళ్లండి,

ఖాండు :ఓ, సంతోషంగా ! తప్పకుండా తీసికెళతాను, వారి వినోదానికి నేనెరిగినవి చూపిస్తూ ,అక్కడి సంగతులను వివరిస్తాను.

మేధ : ( ఉత్తేజిత కరంతో ) అడవిలో నివసిస్తున్న స్థానిక గిరిజన తెగలను మేము చూస్తామా?

ఖాండు : ఓ తప్పకుండా! అందుకభ్యంతరం ఏముంటుంది?

సుధాకరం: సరే , పదండి బయలుదేరుదాం.

(మార్పు ............ సంగీతం..... క్రమేణా తగ్గుతూ ఆగిపోతుంది )

దృశ్యం :3

( ఆరంభ సంగీతం ... క్రమేణా తగ్గుతూ ఆగిపోతుంది ...... )

స్థలం: అడవి

( అడవి వాతావరణం తెలిసేలాంటి ధ్వనులతోనూ జీపు వెళుతూ వున్న శబ్ధాలు ... వినిపించేలా, తగిన ద్వనులు )

వివేక్ : ఎక్కడకు వెళుతున్నం ఖాండు మామయ్యా? గంటల కొద్దీ ఇలా జీపులో వెళుతూనే వున్నాం. . ఎంత సేపయినా ఎక్కడా జనసంచారం గాని ఇళ్లు గాని కనిపించటంలేదు. .

ఖాండు : ఇది చాలా దట్టమైన అడవి ప్రదేశం. ఇక్కడ గిరిజనులు అక్కడక్కడ దూరదూరంగా చిన్నచిన్న ఇళ్లు కట్టు కొని నివసిస్తూ వుంటారు

చంద్రిక: నిత్య జీవితావసరాలకి వాళ్లు అడవి మీద ఆధారపడతారు.

ఖాండు : అవును చంద్రిక గారూ! వీరు సహజమైన ప్రాకృతిక పరిసరాలలో ప్రకృతితో మమేకమై దానితో చాలా సామరస్యంగా బతుకుతారు.

వివేక్ : ఇదేమిటి ! ఇక్కడ చాలా బాగం అడవి కాలిపోయినట్టుందే! ఏమైంది మామయ్యా? ఇక్కడ వాళ్లు ఇళ్లు కట్టు కొందామనుకొంటున్నారా?

ఖాండు : ఇళ్ళు కట్టుకొందికికాదు వివేక్ ! ఇక్కడ వ్యవ సాయం చేయడానికి ఈ భాగాన్నికాల్చి , శుభ్ర పరచుకొన్నారు.

వివేక్ : వ్యవసాయానికా ?

మేధ : ఇది జూమ్ సేద్యమా మామయ్యా?

ఖాండు: అవును మేధా ! ఈ పద్ధతిలో ముం దు అడవిలో కొంత భగాన్ని కాల్చి ఖాళీ చేసి అక్కడ సహజమైన విధానంలో సేద్యం చేస్తారు. రసాయన ఎరువులను వాడరు. కాని ఏదాది ఏడాదికీ పంట దిగుబడి తగ్గుతూ వుంటుంది.

సుధాకరం : ఎప్పుడైతే వారికి సేద్యంవల్ల లాభాలు రావో అప్పుడు ఆ జాగాని వదిలి మరొక జాగాలో అడవిని కాల్చి శుభ్ర పరచుకొని కొత్తగా సేద్యం మొదలుపెడతారు.

చంద్రిక: అలా చేయడం వల్ల అడవి చాలా నష్ట పోతుంది.

ఖాండు : అరుణా చల ప్రదేశ్ లోని ఆదితెగకు చెదిన ఈ గిరిజనులు ఇక్కడి అడవులలో జూమ్ సేద్యం చేస్తారు.

సుధాకరం : ఖాండుగారూ! మీ సంస్థ ఈ రకం సేద్యానికి ప్రత్యామ్నాయ పద్ధతులనేమైన వారికి సూచిస్తున్నారా?

ఖాండు : అవును చంద్రిక గారూ! ఈ తెగలకు మేము permaculture, forest farming, crop rotation, agro farming మొదలైన వాటిలో శిక్షణ నిస్తున్నాం.

వివేక్ : Permaculture, అంటే ఏమిటి?

ఖాండు : నాగు బాబూ! Permaculture అంటే permanent agriculture, అంటే శాస్వత వ్యవసాయం అన్న మాట! కానీ ఈపదాన్ని చాలావిస్తృ త మైన అర్థంలో వాడుతాం . తెలుగులో చెప్పాలంటె ‘ శాస్వతాభివృద్ధి’ అని చెప్పాలి.

వివేక్ : ఇంకొంచం వివరంగా చెప్పండి మామయ్యా?

ఖాండు : ప్రకృతి మాతకు హాని కలుగని విధానాలలో , ఇంకాచెప్పాలంటే మన ఆచరిస్తున్న విధానాలవల్ల భూమాత నిరంతరం నిత్యయవ్వనంతో తులతూగుతూ వుండగలిగే లాంటి మనందరి జీవన శైలి అన్న మాట !

మేధ : అదెలా?

ఖాండు : మానవాళి మొత్తం మీద అవసరాలను దృష్టిలో పెట్టుకొని , ప్రకృతి సమతుల్యతను కాపాడుకొంటూ నిర్వహించే వ్యవసాయ పద్ధతులు ఈ శాస్వత వ్యవసాయంలో పాటించాల్సి వుంటుంది.

చంద్రిక: ఎలా పాటించాలంటారు? ?

ఖాండు : అడవులలో ఈపద్ధతి ఎలా సహజంగా అలరారుతూ వుందో చూడండి చంద్రిక గారూ! అడవిలో నేలమీద చెట్లుచేమలు రాల్చినవి, అడవిజంతువుల విసర్జనాలు మట్టిలో కలసి సహజమైన ఎరువుగా మారుతాయి.అక్కడి మొక్కామోడి ఆ ఎరువుతో బలంగా పెరుగుతాయి. అవి ఇచ్చే ఆకూఅలమా, పూలూపండ్లూ, కూరానారా అడవిజంతువులకు ఆహారమవు తుంది

చంద్రిక : అంటె పరస్పరం ఏవిధమైన చెరుపు చేయకుండా జీవిస్తూ వుంటాయి.

ఖాండు : ఇదే శాశ్వతవ్యవసాయ పద్దతులకు ప్రాధమిక పరికల్పన .

వివేక్ : దీనిని మన మెలా అమలు చేస్తాం?

ఖాండు : విను,ఒక జాగాని శాశ్వత వ్యవసాయానికి వాడుకొంటున్నారనుకొందాం.జాగాకి మధ్యస్తంగా నున్న మండలంలో మనుషులు స్తావరాన్ని ఏర్పరుచుకొని వారి వారి ఇండ్లదగ్గరే పశువులను మేపుకొంటూ వుంటారు. ఆమండలానికి ప్రక్కమరో మండలంలో పందులు, కోళ్లు, మేకలు, వారికి కావలసిన మాంసాహారానికి, వూలుకోసం గొర్రె లను పెంచుతారు

మేధ : ఊ..

ఖాండు : దాని తరువాతి మండలంలో అక్కడికక్కడే నివసిస్తూ కొంత మంది కూరగాయలను పెంచుతారు. అలా వచ్చిన ఫలసాయా న్ని కొంత వారికోసమూ మరికొంత అమ్మకోడం ద్వారా వచ్చే అదనపు ఆదాయానికి ఉపయోగిస్తారు. .

చంద్రిక: చాలాబాంగుంది, ఆ తరువాత? నాఉద్దేశ్యం దాని తరువాతి మండలంలో నని ?

ఖాండు : దాని తరువత నున్న మండలంలో పొదలు, జిన్ సింగ్, బ్రాహ్మి వంటి మందుమొక్కలు, ఇంకా పశుగ్రాసానికి ఉపయోగపడే మొక్కలను పెంచుతారు.

సుధాకరం : ....... ఆ తరువాతి ప్రదేశంలో పప్పుధాన్యాలసేద్యం చేస్తారు. అంతేనా !

ఖాండు : అవును సుధాకరం , ఇక్కడ కొన్ని పూల మొక్కలను కూడా పెంచుతారు. పప్పుధాన్యాలను , మొక్కలను పూలను అమ్ముకొంటారు.

మేధ : .... అది వారికి అదనపు ఆదాయం .

ఖాండు : అవును మేధా ! దాని ప్రక్క మండలంలో సహజంగా మొలిచి పెరిగే మొక్కల, అడవుల నిర్వహణను చేపడతారు. అక్కడ వన్య మృగాలు, ఇతర జీవాలు, ప**క్షులు**, ఇతర వన్య జీవాలు నివసిస్తాయి. ఇలా వున్న ఈమొత్తం ఏర్పాటును వేగంగా వీచే గాలులనుండి , తుఫానులనుండి అడవిలో పెరిగే పెద్దపెద్ద వృ క్షజాతులు కాపాడుతాయి.

వివేక్ : వీటన్నిటికి నీరెక్కడ నించి దొరుకుతుంది?

ఖాండు : ఈ వ్యవస్థ లో చెరువులను తవ్వుకొని వాటిని చక్కగా నిర్వహిస్తారు. ఒక్క నీటిచుక్కనైనా వృధా గా పోనివ్వరు. పొదుపుగా ఆదా చేసుకొంటూ వాడుకొం టారు. ఇక్కడా వ్య ర్థాలను వృ ధాగా పోనివ్వరు.

మేధ : అదెలా?

ఖాండు : జంతు విసర్జనాలు, ఎండుటాకులు, ఇలాంటి ఏవ్యర్థాన్నైనా కంపోస్టు( compost) గా మార్చి చివరగా దానిని సహజ ఎరువుగా సేకరించి అవసరమైనప్పుడు వాడుతారు.

చంద్రిక: బాగుంది ,కాని ఇది సాధ్యమేనా అనిపిస్తోంది.

ఖాండు : చంద్రిక గరూ! మీరిలాంటి వ్య వస్థను ఎప్పుడూ చూడలేదు, అందుచేత మీకిది సాధ్యమా అని అనిపిస్తోంది. Bill Mollison గారు శాశ్వతవ్యవసాయానికి పితామహుడు గా పేరుపొందారు వీరు వీరి విధ్యార్థి David Holmgren కలసి Tasmania లో తొలిసారిగా శాశ్వతవ్యవసాయానికి శ్రీకారం చుట్టారు. అధ్బుతమైన ఫలితాలను సాధించారు.

మేధ : తొలిసారిగా ఈ పద్ధతిని అక్క డే ఎందుకు ప్రకేశపెట్టారు?

ఖాండు : ఆ సమయంలో Tasmania లో చేపల ఉత్పత్తి గణనీయంగా పడిపోయింది. అడవి దాదాపు విలుప్తమైపోయే స్థితికి చేరుకొంది. పంటల దిగుబడి నాలుగింతలు తగ్గిపోయింది.

వివేక్ : అయితే !

ఖాండు : ఈ విధానాన్ని ప్రవేశ పెట్టాక కొద్ది సంవత్సరాలలోనే అక్కడ ఈ పరిస్థితులు మారడం మొదలైంది.

మేధ : అమోఘం !

ఖాండు : అమ్మా మేధా ! నేను దీనిని ఒక ఉదాహరణగా మాత్రమే చెప్పాను. ఈ పద్ధతికి నియమ నిబంధనలు ప్రతీ చోటా ఒక్కాలాగే వుం డాలని లేదు.

సుధాకరం : సహజ వనరులు అందుబాటులోవున్న దానిని బట్టి అవసరాలను బట్టి ఏర్పాట్లు చేసికొనవలసి వుంటుంది.

ఖాండు : సరిగ్గా చెప్పారు సుధాకరం! అసలు సూత్ర మేమిటంటె - ఏదీ వృధాగా పోకూడదు, అవసరాలను తీర్చు కొనే క్రమంలో ప్రకృతి సమతుల్యాన్ని భంగ పరుస్తూ ఆ తల్లికి హాని కలగజేయకూడదు.

మేధ : ఖాండూ మామయ్యా! బాగా చిట్టడవులలో ఈ రకమైన ఏర్పాట్లు చేయడం కష్టం అనుకొంటా .

ఖాండు : నిజమే మేధా , కానీ అటువంటి చోట్ల వన్య వ్యవ సాయాన్ని చేపట్టాలని చెపుతూ దానిని ఎలా నిర్వహించాలో బోధపరుస్తాం

వివేక్ : వన్య వ్యవ సాయమా ? అదేమిటి మామయ్యా?

ఖాండు: ఈవిధానంలో చెట్లను నాశనం చేయడం, పూర్తిగా నరికి పారేయడం చేయం.సూర్య కాంతి వాటి కింద నేల మీద పడే లా పెద్దాపెద్ద చెట్లను కత్తిరిస్తాం.

మేధ : ఆ తరువాత?

ఖాండు : ఆ చెట్ల కింద భూభాగంలో నీడలో కూడా పెరిగే పంటలను పండిస్తాం.

చంద్రిక: ఏ పంటలు?

ఖాండు : ...... ఎలాంటివంటే ... కుక్క గొడుగులు, జింసింగ్ , మందు మొక్కలు .. లాంటివి. అంతే కాకా ఈ అడవి చెట్ల కింద కోళ్ల ఫారాలు, చేపల చెరువులు , బాతులు వంటి వాటిని కూడా పెంచుతాం.

చంద్రిక : దీనినే వన్య వ్యవసాయం అంటారనుకొటా! అంతేనా?

ఖాండు : అవును, ఇంకా ఇతర పద్ధతులు కూడావున్నాయి. బహుళ పంటలు, పంట మార్పిడి -- అంటే పంటలను మార్చి మార్చి వేసుకోవడం మొదలైనవి. ప్రకృతి సమతుల్యాన్ని కాపాడలనే లక్ష్యం తో నే ఈ పద్ధతులన్నీ ప్రవేశపెట్టాలని చెపుతాం.

వివేక్ : బహుళ పంటలు అనగా ఏమిటి మామయ్యా!

ఖాండు : వివేక్ ! ఈ పద్ధతిని చాలా ఉత్తారాఖండ్ జిల్లాలలో అవలంబిస్తున్నారు. వేరు వేరు సమయాలలో పంటకొచ్చే పంటలను కలిపి ఒకే సారి అదే పొలంలో నాటుకొంటారు. .

సుధాకరం : అవునవును ఖాండూ గారూ! నేనొక చోట 15, 16 రకాల పంటలు ఒకే సారి పెరుగుతూ వుండగా చూసాను.

మేధ : ఖాండూ మామయ్యా! దట్టమైన అడవుల్లో నివసించే గిరిజన తెగలను మాకు చూపిస్తానన్నా వ్ !

ఖాండు: అలాగే ఇప్పుడక్కడకే వేళ్ల బోతున్నాం. అది అపతాని తెగలు నివసించే జిరో లోయ లేదా జిరో ఘాట్

వివేక్ : జిరో లోయా అంటె Zero Valley?

ఖాండు : అవును వెవేక్ ! ఇది అరుణాచల్ ప్రదేశ్ లోని శుబన్ శ్రి జిల్లా దిగువున వుంది. దీనిని United Nations Social and Cultural Organization, UNESCO, వారు Zero Valley, a World Heritage Site గా ప్రకటించారు.

చంద్రిక: అంటె ' ప్రపంచ వారసత్వ ప్రదేశం' అంతేనా ? దానిని ఎందుకలా ప్రకటించారు ?

ఖాండు : అపతానీ ప్రజ అక్కడ ప్రకృతి తో సామరస్యంగానూ, విజయవంతంగానూ నివసిస్తున్నారు.అది మొత్తం ప్రపంచానికే, ప్రధానమైనది గాను ఆదర్శంగానూ నిలిచింది, .

వివేక్ : ఖాండూ మామయ్యా! ఎప్పటికక్కడ మనం చేరు కొంటాం ?

ఖాండు : అది ఇతనగర్ నుండి సుమారు 170 కిలోమీటర్లు వుటుంది. సగందూరం దాకా వచ్చేసాం . మరో రెండు గంటల్లో అక్కడుంటాం.

( జీపు వెళుతున్న శబ్ధం క్రమ క్రమంగా తగ్గుతూ )

................ సంగీతం మార్పు ..................జీపు శబ్దంఒక్క సారిగా బిగ్గర గా వినిపిస్తూ తరువాత క్రమంగా పోతుంది.

దృశ్యం : 4

( ప్రారంభ సంగీతం ..... క్రమ క్రమంగా తగ్గుతూ )

స్థలం : జిరో లోయ (దట్టమైన పచ్చని అడవి ని తలపింపచేసే ధ్వనులు, జీప్ నడుస్తున్న శబ్దం వినిపిస్తూ .. ఆగుతుంది

ఖాండు : సుధాకరం గారూ ! లోయ కొచ్చేసామండీ. ముందుగా అపతానీ ప్రజ ఎలా వ్యవ సాయం చేసుకొం టునారో చూద్దాం .

చంద్రిక : ఇక్కడ ఏకంగా ఇన్ని చెరువులున్నాయేంటి?

**ఖాండు : చంద్రిక గారూ. ఇవి చెరువులు కావు. ఇవి వారి వరిపొలాలు .అపతానీ వారి ప్రధాన పంట వరి. ఇక్కడ వరి తో పాటూ ఆపొలంలోనే చేపలను కూడా పెంచుతారు.**

**మేధ** : చాలా బాగుందే, ఒక దెబ్బకి రెండు పిట్టలన్నట్టుగా , పొలంఒకటే కానీ పొందే ఆహారం రెండు రకాలా !

**ఖాండు : అంతే కాదు,** సజ్జలు, రాగులు ఈ పొలాల సరిహద్దుల దగ్గర పండిస్తారు అందుకు వారు యంత్రాలను కానీ, , నాగళ్లనుకానీ పశువులను కానీ ఇలాంటివేటినీ వాడరు. .

సుధాకరం: వాటికి నీరెలా అందుతుంది?

**ఖాండు :** సహజమైన జలపాతాలను, జల స్థరాలను చెరువులను ఆదా చేసుకోడానికి వారు చాలా ప్రయాస **పడతారు. ఈ జల వనరులే** ఏడాది పొడుగునా వారి నిత్యావసారాలకి , సేద్యానికి, సరిపడినంత నీటిని అందిస్తాయి.

**చంద్రిక: వారు వారి జల వనరులను ఎలా ఆదా చేసుకొంటారు ఖాండూ గారూ!**

**ఖాండు : ఈ ప్రజలు వారి అడవులను చాలా జాగ్రత్తగా కాపాడుకొంటారు. వారి అడవి దిగుబడులు అడవులకు హాని చేయని విధానంలో వుంటాయి . ఆ అడవులే వారు వాడే నీటి వనరులు తగ్గకుండా చూస్తాయి.**

**మేధ** : ... వారిది చాలా శాస్త్రీయ దృష్టి కోణం

**ఖాండు : అవును మేధా !వాళ్లు పెద్దచేపలనే పడతారు. చిన్న వాటిని అవి పెరిగిపెద్దవై సంతానాభివృద్ధి జరిపేదాకా వదిలిపెడతారు.**

సుధాకరం: వారి జీవన శైలి ఎలావుంటుంది ఖాండు గారూ?

**ఖాండు :** వారిది చాలా సరళమైన జీవన విధానం. వరి అన్నం వారి ప్రధాన ఆహారం, మసాలా దినుసులను వాడరు. చెట్ల కాండాలు, వేర్లనుండి వారికి కావలసిన ఉప్పుని వారే తయారు చేసుకొంటారు.

**మేధ** : వారి ఇండ్లు ?

**ఖాండు :** అడవిలో స్థానికంగా అందుబాటులోనున్న వెదురు బొంగులు , కఱ్ఱలను వాడుతూ ఇళ్లు కట్టుకొంటారు.

చంద్రిక : వాళ్లకున్న దానితో వారు సంతృప్తిగా వుం టారన్న మాట!

**ఖాండు:** సంతృ ప్తితో మాత్రమేకాదు చాలా ఉల్లాసంగా కూడా! ప్రకృతి తో మమేకమై పెరుగుతారు.

సుధాకరం : నాగరికుల మనుకొన్న మనం ఈ గిరి జన తెగల నుం డి నేర్చుకోవాల్సినది చాలానే వుంది.

**ఖాండు : అందుకే మనం వెళ్ళి వాళ్లను కలుద్దాం .అధిధులకు ఆతిధ్యమివ్వడంలోకూడా వాళ్లు చాలా గొప్పవారు.**

(... సంగీతం మార్పు ... క్రమేణా తగ్గుతూ నిలిచిపోతుంది)

Scene: 5

( ప్రారం భ సంగీతం క్రమంగా నిలిచిపోతుంది) ..........)

స్థలం : మేధ , **వివేక్ ల ఇల్లు**

**(,మేధ . వివేక్** , వాళ్ల నాన్న సుధాకర్ మాట్లాడుకొం టూ )

**వివేక్** :అక్కా! ఇవాళ మా ఇంగ్లీష మాస్టారు శలవల్లో ఎక్కడికెళ్లావ్? ఏమేమి ఘనకార్యాలు చేసొచ్చావ్ అని నన్నడిగారు.

**మేధ** : అపతాని ప్రజ ల గురించి కూడా చెప్పావా ?

**వివేక్ : ఆ చెప్పాను. నేను చెప్పినది ఆయనకు ఎంత నచ్చిందంటే ,** నన్ను వెం టనే ప్రిన్సి పాల్ గారి దగ్గ రకు తీసికెళ్లారు. ప్రిన్సి పాల్ గారు ఏం చేసారో తెలుసునా?

సుధాకరం : ఏం చేసారు ?

**వివేక్** : నాన్నా! **మా పాఠశాలలో ‘ప్రకృతి అవగాహనా వారాన్ని’ జరుపుతామన్నారు. అందులో మనం అరుణాచల్ ప్రదేశ్ లో తీసికొన్న ఫొటో లను ప్రదర్శి స్తామన్నారు.**

**మేధ : నిజంగా ? (ఉద్రేకంగా ) .**

**వివేక్ :అవును,** నిజంగానే **అక్కా!** ఆసందర్భంగా ఒక నాటికను కూడా ప్రదర్శిస్తారు. మనలనందరిని ఆహ్వానిస్తామన్నారు. అందరికీ లోనికెళ్లడానికి పాసు లిస్తారు.

**సుధాకరం:** అలాగే నర్రా! తప్పకుండా మనమందరం వాడి పాతశాలలో ఆ ప్రదర్శన చూడడానికి తప్పకుండా వెళదాం.

**(... సంగీతం మార్పు ... క్రమేణా తగ్గుతూ నిలిచిపోతుంది)**

దృ శ్యం : 6

( ప్రారంభ సంగీతం ..... క్రమ క్రమంగా తగ్గుతూ నిలిచిపోతుంది )

స్థలం : రంగస్థల వేదిక

(ప్రేక్షకుల సందడిని తెలియజేసే ధ్వనులు,మైక్రోఫోన్ సరిచేయు ధ్వనులు,నాగుబాబు, మేధ , సుధాకరం ప్రవేశిస్తారు. )

వివేక్ : నాన్నా! మనం సరిగ్గా టై ముకి వచ్చినట్టున్నాం .

మేధ : మొదలైపోతున్నన్నాది. ఇక్కడ ఇలా కూర్చుదాం , వివేక్ ! నువ్వు ఇలా ఇటువైపు వచ్చి కూర్చో!

(ప్రేక్ష కుల సందడిని తెలియ జేసే ధ్వనులు క్రమేణా తగ్గుతూ)

(నాటకానికి ప్రారంభ సంగీతం ..... క్రమ క్రమంగా తగ్గుతూ నిలిచిపోతుంది )

వ్యాఖ్యాత : సోదర సోదరీ మణులారా! ఈనాటి సాస్కృతిక ప్రదర్శనకు మీ అందరికీ మా సాదర ఆహ్వానం. ఇప్పుడు " మన భవితవ్యాన్ని కాపాడుకొందాం" నాటికను ప్రదర్శిస్తున్నాం . ఆనందంగా వీక్షించండి.

( నిశబ్దం )

( సన్నని నేపథ్య సంగీతం --- ఒక పాత్ర వేదిక మీదకు )

మగ గొంతుక : – నేనే గొప్పవాడిని, బలవంతుణ్ణి నన్ను మించిన గొప్పవాళ్లు బలవంతులు లేరెక్కడా ఈ సముద్రాలు, అడవులు అన్నీ నావే నేను ఎవరో మీరు చెప్పగలరా? చెప్పలేరా! అయితే నేనే చెపుతాను వినండి, నేను మానవుణ్ణి అవును మనిషిని నేను,

( చిన్ని విరామమిచ్చి ), బాగా పరిణితి చెందిన జీవిని . అత్యంత అధునాతననమైన నా మేధస్సు మిక్కిలి ఉన్నతమైనది , తెలిసిందా, నేను ఎవరో! నేనుమానవుణ్ణి -- మానవుణ్ణినేను.

ఆడ గొంతుక : నీ డబ్బా నువ్వే వాయించుకోకు.నీ తప్పిదాలకి నువ్వే విలపిస్తావ్ . ప్ర కృతి మాత ఏమంటోందో విను - విను ! ఓ వెర్రి జీవమా చెవి ఒగ్గి విను !

మగ గొంతుక :, ఎవరు నువ్వు ? రా! ధైర్యం వుంటే వచ్చి నాఎదుట నెలబడి మాట్లాడు.

ఆడ గొంతుక : ఓ సోదరులారా! సోదరీమణులారా ! చెపుదుమా మా విషాధ గాధ . దయతో విందురా. ప్రగల్భా లు పలుకుతున్న ఇతడే , అవును ఇతడే! ఈ జిత్తులమారే ! మేధావినని చెప్పుకొటున్న ఇతని అకృత్యాలకే మేము బలైపోయాము , మమ్మల్ని బలిగొన్నాడితనే ! భూగోళం నుండి మమ్మలని తరిమి కొట్టి మాకు అక్కడ నామరూపాలు లేకుం డా చేసిందితనే! ఎవరనుకొంటున్నారు అతను ? చెప్పలేరా ! అతడు వీడే ! వీడే ఆ మానవాధముడు

మగ గొంతుక : (Lyrics ) ధైర్యముంటె నా ముందుకొచ్చి మాట్లాడు. ఎవరునువ్వు? నేను కొంగ్రొత్త ఆవిష్కరణ లు , సృజనలను ఆశిస్తాను. నాగురించి తెలుసుకోకుండా నిరాధారంగా నన్ను తప్పు పడుతున్నావ్? ఎవరు నువ్వు? ఇక్కడి ప్రేక్షకులకు తెలిసేలా చెప్పు .

ఆడ గొంతుక :(Lyrics) నేనా! నేను భూమి మీద విలుప్తమై పోయిన జీవజాతికి ప్రతినిధురాలిని. ఎవరివని నన్ను నువ్వు అడుగుతావా? సిగ్గులేదూ? ఏ మొహం పెట్టుకు అడుగుతున్నావ్! అప్పటి నా శరీరం, నా మొఖాన్ని వుండ నిచ్చావా నువ్వు?

మగ గొంతుక అప్పటి నీ గురించి నేనడగటంలేదు ఇప్పుడు - ఇప్పుడు నువ్వెవరవని అడుగుతున్నాను.

ఆడ గొంతుక: భూ ప్రపంచంలో ఇప్పుడు మేముంటే కదా నేనెవరో ఇప్పుడు చెప్పడానికి.

మగ గొంతుక : ఏమిటీ ! అయితే నువ్వు భూమిపై నశించిన జీవజాతివా ! గతించిన కాలం నుండి మాట్లాడుతున్నావా?

ఆడ గొంతుక : అవునురా అధముడా! నా ప్రియ సోదరులారా ! సోదరీ మణులారా ! నేనొక్కర్తినే కాదు మాజాతి మాత్రమేకాదు. , మాజాతిలాగే లక్షలకొద్దీ ఇతర జీవ జాతులుండేవి. వారంతా మాతో పాటూ చరిత్రలో కలిసిపోయారు. మీకు మేము పుస్తకాలలోనే తారసపడతాం . భూమిమీద కనిపించం. సోదర్సోదరీమణులారా వారిని కూడా ఆహ్వానిస్తున్నా . వినండి వాళ్ల ఆర్తనాదాలు . ( రకరకాల జంతువుల ఆర్తనాదాలు ఏకుమ్మడిగా వినిపిస్తాయి క్రమంగా తగ్గిపోతాయి.

మగ గొంతుక : ( భయంతో ) ఎవరు మీరంతా! ఆపండి – ఆపండి మీ అరుపులు . మీరెవరో చెప్పండి. ?

ఆడ మొగ గొంతుకలు రెండూ కలసి ( బృంద గీతం) : నీలాగే మేమూ ఒకప్పుడు నడిచాం భూమ్మీద , భూమాత మాకూ మాతే .నువ్వే బలవంతంగా మమ్మల్ని నాశనం చేసావు. అందుకు నువ్వు పశ్చాత్తా ప పడాలి . సూదర సోదరీమణులారా మాకళ్లల్లో నీళ్లు నిం డుకొన్నాయి. మాగొంతుకలు దుఃఖంతో పూడుకుపోయాయి. మానాలుకలు శపనార్థాలే పెడుతున్నాయి . తమ్ము ళ్లారా, చెల్లెళ్లారా వినండమ్మా మా విషాద గా ధను , జాలిగొని వినరమ్మా మా కన్నీటి కథను.

మగ గొంతుక : ఓ నువ్వా నువ్వు భారతీయ చిరుతపులివి కదూ.... మీరు సముద్ర జంతువులు.... నువ్వు హిమాచలప్రదేశ్ షరన్ చిరుతవు కదూ . ఆపండి మీ నంగనాచి ఏడుపులు. నేనా మిమ్మల్ని నాశనం చేసింది! మీరంతా శుద్ధ అబద్ధాలకోరులు

ఆడ గొంతుక :మేమా అబద్ధాలడుతున్నది! పాపం నువ్వు చాలా అమాయకుడివి కదూ? ఓరి అత్యాసాపరుడా ! ఏమంటున్నావయ్యా? కృతఘ్నుడా

మగ గొంతుక : చూడండి ! ఆమె ఇప్పుడేమంటున్నదో , చాలా జీవరాశులు మనవల్లే , మానవ జీవాలవల్లే నాశనమయ్యాయం టొంది.

ఆడ గొంతుక : అవును, ముమ్మాటికీ అది నిజం

మగ గొంతుక : వారి నాశనానికి నేనెలా కారణంవుతాను నేనూ ఒక జంతు జాతి వాణ్ణే కదా!

ఆడ గొంతుక : మేము నామ మాత్రంగా కూడా భూమిమీద మిగలకుం డా పోవడానికి ప్రధాన కారణం నువ్వే.

మగ గొంతుక : అదెలా ?

ఆడ గొంతుక: నువ్వు నేలను మార్చేసావ్, అడవులను నరికేసావ్ , మా స్థావరాలను నాశనంచేసావ్, పరిశ్రమలు పెట్టావ్, నేలను ఆక్రమిస్తూ నగరాలు నిర్మించావ్......

మగ గొంతుక :సరేసరే, అయితే నువ్వనేది ఏమిటి? మేము అడవుల్లోనే జంతువులను వేటాడుతూ పచ్చిమాంసం తిని బతకాలనా! ఎల్లప్పుడూ అల్లాగే బతకాలనా నీ ఉద్దేశ్యం?

ఆడ గొంతుక : నా ఉద్దేశ్యం అది కాదు...

మగ గొంతుక :అయితే ఏమంటావ్? అభివృద్ధిచేయడం నేరమా? నగరాలలో నివాసాలఏర్పాటు , పరిశ్రమలు నెలకొల్పడం తప్పా?

ఆడ గొంతుక : కాదు కాదు, ఏ విషయంలోనైనా కూడా అధికశ్య అధికం తప్పే . ప్రతి ఒక్క సహజ వనరుని నువ్వు మితిమీరి దోచుకొం టున్నావ్, అది అడవులు కానీ, సముద్రాలైనా కానీ, లేదా ఖనిజ సంపద కానీ!

మగ గొంతుక : అది నా అవసరం. That is my need....

ఆడ గొంతుక : నీ అవసరమా? నీ అవసారాలను పరిమితం చెసుకోవాలి. భోగ భాగ్యాలకు అవధి అంటూ ఏదీ లేదు. ఏదైనా సరే, ఎంత వరకూ అన్నది నిర్ధారించుకోవాలి , ఎంత వాంఛనీయమో అంత వరకే వనరులను వాడుకొం టూ బతకాలి తప్ప పేరాశ కూడదు ...

మగ గొంతుక : సరే ! ...

ఆడ గొంతుక : నీ జనాభా కూడా విపరీతంగా పెరిగిపోతోంది. అన్ని జీవరాశులతో పోలిస్తే నీ సంఖ్యాభివృద్ధి రేటు ఎక్కువని తెలుసునా నీకు?

మగ గొంతుక : మా జనాభా మిజాతులని ఎలా ప్రాభావితం చేస్తుంది ?

ఆడ గొంతుక : మీ సంఖ్య పెరుగుతున్నకొద్దీ అంతకంతకూ ఎక్కువ జాగా ను ఆక్రమిస్తారు , మాటి మాటికీ మా స్థావరాలను నాశనం చేస్తూ వుం టారు...

మగ గొంతుక : అయితే?

**ఆడ గొంతుక** : అడవులను నాశనం చేస్తున్న ప్రతీ సారీ నువ్వు పెద్దపెద్ద చెట్లను మాత్రమేకాదు, కొన్ని వేల చిన్న మొక్కలు, పొదలు,బాక్టీరియా,నాచు,ఏక కణ జీవులను సైతం మట్టుపెట్టుతున్నావన్న సంగతి ఎరుగుదువా? ఎప్పుడైనా ఆలోచించావా ?

(.......జంతువుల అరుపులు దొంతర్లుదొంతర్లు గా..... సన్న గిల్లుతూ ... )

మగ గొంతుక : కానీ నా మనుగడకది అవసరమే ...

**ఆడ గొంతుక** : నిజంగా ...? అంత అవసరమా? జాతి విలుప్తమయిపోయే స్థాయిలో ఆయా జాతి జంతువులను వేటాడాడు తున్నావు. భారతీయచిరుత నామ రూపాలులేకూం చేసావు. , షెరాన్ చిరుత దాదాపు విలుప్తమయ్యే స్థితికి చేరుకొంది. ఇంక ఇప్పుడున్న సింహాలను వేళ్లమీద లెక్కపెట్ట వచ్చు. ఇవన్నీ నీ మనుగడకు అవసరమా?

మగ గొంతుక : .... కానీ .....

ఆడ గొంతుక : చూడు మానవా! నువ్వు ప్రకృతిలో ఒక భాగానివి మాత్రమే . దానికి అతీతుడవు కావు. ప్రకృతితో ఏకమై జీంవిచు. లేదంటావా....

**మరొక కర్కశమైన రెండవ మగ గొంతుక** : నీ పని ఆఖరు! చరమ దశ ఆసన్న మవుతోం ది నీకు. నీ జాతి కూడా అంతరించిపోతుంది. చరిత్ర పుటలకెక్కుతావ్! " అనగనగా ఒకానొకప్పుడు ఒకానొక జాతిప్రాణులు భూమిపై వుండేవి. అవి భూమిని దోచి భూ గ్రహాన్ని అంతమొందించాయి"...... ఒప్పుకొన్నావా?

మగ గొంతుక : అది సరే గానీ నీవెవరో , చెపతావా ?

రెండవమగ గొంతుక : నేనా! నేను మీ పరిరక్షకుణ్ణి . అడవులకు ప్రతినిధిని...

మగ గొంతుక : ఓ, వన దేముడివా?- నువ్వూ అదేపాట పాడుతున్నావే ? - చెప్పు ఏమిటి నీ సమస్య?

**రెండవ మగ గొంతుక** : నాదా! పెఱ్రివాడా ! అది నా సమస్య కాదు, నువ్వే చాలా పెద్ద చిక్కుల్లో పడబోతున్నావ్! ..

మగ గొంతుక : ఏమిటీ ...?

రెండవ మగ గొంతుక : నేను నిరంతరం నీకిస్తూనే వున్నాను. నీ కవసరమైన ప్రతీ ఒక్కటీ అందిస్తున్నాను. కానీ నీ ఆశకు అంతులేదు.ఎంత దోచుకొంటున్నావో ! విపత్తు ఆసన్నమయ్యేదాకా – విషమపరిస్థితి ఇంకెంత దూరంలోనో లేదు. అడవి ప్రాం తాలు రోజు రోజుకీ క్షీణిస్తున్నాయి.

మగ గొంతుక : కానీ మాకు కలప కావాలే ! నా అవసరం నాకుందే!

రెండవ మగ గొంతుక:  నీ అవసరాలు తీరేడం ప్రధానం  అంటావ్ ,  ఆ తరువాతే  మా పరిరక్షణంటావ్.  అడవులన్నీ తుడుచుపెట్టుకు పోయినప్పుడు  నీ అవసరాలను  ఎలా తీరుతాయనుకొంటున్నావ్?  ఒకానొక రోజున  నువ్వూ మాతో తుడిచిపెట్టుకు పోవలసినవాడివే.

మగ గొంతుక :కానీ మా ఇళ్ల నిర్మాణానికీ,  ఫర్నిచర్ కీ  కఱ్ఱ  కావాలి కదా. అవి  మా ప్రధానమైన అవసరాలు.

రెండవ మగ గొంతుక : నీ ఫర్నిచర్  సంగతి  అటుంచు . దానిని అంతగా  మేము  పట్టిచుకోం...

మగ గొంతుక : మరి ?

రెండవ మగ గొంతుక :  వంట చెరకుగా వాడుతావే! అది మాకు విపత్తు  తెచ్చి పెడుతోంది. నీ ఈ అలవాటు మాకు పెద్ద గొడ్డలిపెట్టు. నీది అంతు లేని దోపిడీ.  మాది అవధులు లేని త్యాగం .

మగ గొంతుక : కానీ , మేమిచేయాలి,  వంట చేసుకోవాలి కదా?

రెండవ మగ గొంతుక:వంట చేసుకోవద్దని చేప్పేటంత నీచుణ్ని కాను.వంట చేసుకోడానికి   నీకు అనేక వనరులున్నాయి. వ్యవసాయ  వ్యర్థాలను , ఆవు గేదల పేడను పిడకలు చేసి  లేదా  ఇంధనవాయువుగా మార్చి వాడుకోవచ్చు. అంతేనా ఇంకాచాలా హానిచేయని   ఇంధన వనరులు నీకు అందుబాటులోవున్నాయి.  వాటిని వాడుకో.

మగ గొంతుక : ....మరి మా  ఫర్నిచర్ !

రెండవ మగ గొంతుక : ఫర్నిచర్-  ఫర్నిచర్-  ఫర్నిచర్ -  ఎంత ఫర్నిచర్  కావాలేంనీకు?  అయినా.   దానికి కర్రనే వాడాలా? వాడుకోవడానికి.  ఇంకాచాలా పదార్థాలున్నాయ్!

మగ గొంతుక :  కానీ .......

రెండవ మగ గొంతుక: మమ్మల్ని , శాంతిగా  వుండనివ్వండి,  కాస్త ఊపిరిపీల్చుకోనివవ్వండి, మేము తేరుకొనేదాకా సమయం ఇవ్వాలికదా , మీరుకొట్టిన దెబ్బలు  మానేదాకా,  మేము మా  పునరుత్పత్తిని   జరుపు కోగలిగేదాకా  మీ వల్ల  మాకు కలిగిన నష్టాన్ని  పూడ్చుకోనేదాకా మీరు ఆగాలికాదా!  ఏమైనా వ్యవధి  ఇస్తున్నారా! మీ జాతి వారు  పేరాసాపరులు. కృతఘ్నులు, ఎంతచెప్పినా   నీ  బుర్రకెక్కట్లేదు. మూర్ఖుడా!

మగ గొంతుక : ( అసహనంగా )  దయచేసి నీ తిట్లు  కాస్త తగ్గిస్తావా?

రెండవ మగ గొంతుక :  నిజం చెపితేనిష్టూరమే మరి. ఉన్న విషయం  వివరిస్తే  చికాకు పడుతున్నావ్!  మా అడవులను కాల్చి నాశనం చేసినప్పుడు, మాకూ నీవంటె  మండుకొస్తుందని తెలియదా?  మేమెంతగా ఉదాసీనతకు గురి అవుతామో  ఆలోచించావా ?

మగ గొంతుక : కానీ ... అది కూడా...

రెండవ మగ గొంతుక : ( మాటకి అడ్డు వస్తూ ) ఇంక సమర్ధించుకోడానికి ప్రయత్నించకు. నన్నో వెఱ్రి వాణ్ణి చేద్దామనే ! వ్యవసాయానికి నీకు భూమికావాలి , దానికోసం మమ్మల్ని కాల్చేస్తావ్. నీ ' జూం సేద్యం' ఏమిటది? , మమ్మల్ని కాల్చి నాశనం చేస్తావ్, ఒకటిరెం డు పంటలువేస్తావ్, భూసారం తగ్గిందని ఆజాగాని అలాగే వదిలిస్తావ్ .విహారయాత్ర కి వచ్చి మాచెట్లకింద ఆటపాటలూ, హాస్యాలూ, గెంతులు కేరింతాలూ ... ఒకటా! మా నీడలు నీ ఆనందానికి కదూ .చలిమంట కి మా కర్రనేవాడి దాన్ని ఆలాగే అక్కడే వదిలేస్తావ్ . ఎన్ని మైళ్ల పొడవున అడవులను మామీద పగ పట్టినట్టు కాల్చి పారేస్తున్నావో తెలుసా? మీకు తిండిపెడుతున్నాం , నీకు బతుకునిస్తున్నాం మామీద ఏమైనా దయాదయాక్షి న్యాలున్నాయా నీకు?

మగ గొంతుక : కానీ ....

రెండవ మగ గొంతుక : కానీ లేదూ, గీనీ లేదూ .. . విను నీకిదే నా హెచ్చరిక! భూమిపైనున్న ప్రతీ మనిషిని హెచ్చ రిస్తున్నాను. ఈ దురాగతాలు మానకపోతే మీ నాశనాన్ని మీరే కొనితెచ్చుకొన్నవార వవుతారు .( ప్రతిధ్వని) నాశనమైపోతారు , నాశనమైపోతారు.. నాశనమైపోతారు.. ఎక్కడా కలికానికి కూడా లేకుండాపోతారు !

( ఒక చిన్న అమ్మాయి వేదిక మీదకొస్తుంది )

చిన్న అమ్మాయి : ఓ మానవా ఎక్కడున్నవ్ , ఇలారా .

మగ గొంతుక : ఇదిగో ఇక్కాడె వున్నాను . ఎందుకంత బిగ్గరగా పిలిచావ్ ?

చిన్న అమ్మాయి : అయితే సముద్రాలని జంతువులని మొక్కలని నాశనం చేస్తున్నది నునవ్వేనన్న మాట. ఈ విషాదానికి మూలం నువ్వన్నమాట.

మగ గొంతుక : చందనపు బొమ్మలా ముద్దొస్తూ వున్నావ్ నివె వరవు ?

చిన్అమ్మాయి : ముద్దంటూ, బొమ్మంటూ విషయాన్ని తేలిక చేయాలనుకోకు ......నేను మొత్తం సముద్రాలన్నిటికీ ప్రథినిధిని.

మగగొంతుక: సమ్మోహనంగావున్నావ్! కానీ నామీద దాడిచేస్తున్నట్టు మాట్లాడ్డం ఏమీ బాగులేదు. నేనునీకేం అపకారం చేసాను?

చిన్నఅమ్మాయి : ఒకటా రెండా? ఎన్నని చెప్పను? మా సముద్రాలు నీకు చెత్త కుండీలై పోయాయ్!

మగ గొంతుక : చెత్త కుండీలా? ఏమిటి నువ్వంటున్నది?

చిన్న అమ్మాయి : తెలియనట్టు అడుగుతున్నావే! మానీటిలోకి రేదియోధార్మిక విసర్జనాలు తైలాలను జార్చి వేయడాలు, వీటిని ఏమంటావ్. దానివల్ల ఎన్ని సముద్ర మొక్కలు నాశన మయ్యాయో... ఎరుగుదువా? ఎన్ని సముద్ర జంతువులు చచ్చి పోయాయో ...... ఇంక... నువ్వు మామీదకు చేపలు పట్టాలని ఉత్సాహంతో ఎగురుకొంటూ వస్తావే ...

మగగొంతుక : చేపలు పట్టుకోడం కూడా తప్పేనా? .....

చిన్న  అమ్మాయి : అవును . ముమ్మాటికీ -   నేరమది

మగ గొంతుక :   నేరమా?  కాస్త చెపుతావా , ఎందుకో ?

చిన్న అమ్మాయి :పెద్దగోతాంవలనునీటిలోఈడ్చుకు పోయే పడవలతో చేపలను పడుతూ  సముద్రగర్భం లో  మైళ్ల  తరబడి పగడపు దిబ్బలను ఎందుకు  నాశనంచేస్తున్నావ్ ?

మగ గొంతుక :  ఇంకా?

చిన్న  అమ్మాయి : ప్రేళ్లుల్ల తో , సైయనేడ్  లతో  చేపలు పడతావ్,

మగ గొంతుక :  అవును పట్టుకొంటాను  ...

చిన్న  అమ్మాయి:  నీ ప్రెళ్లుల్ల తో  సముద్ర జంతువులను చంపేస్తున్నావ్.   ఆ చచ్చి నవి నీ కకక్క రలేదు. వాటిని ఒడ్డున వదిలి కుళ్ళ పెడతావ్ . అవునా దీనికి నిదగ్గర ఏమైనా సమాధానం వుం దా?

(........  ప్రకృతి  మాత మూర్తిమత్వాన్ని  సూచించే  గాలుల, వాన  చినుకుల,  పశుపక్ష్యాదుల ధ్వనులు............  )

మగ గొంతుక :  ఎవరు నువ్వు? ...

ఆడ గొంతుక : నీ చేతలలో పడి  నలిగిపోతూ ఆపీడనాన్ని భరించలేక పోతున్న దానిని.

మగ గొంతుక :  ఏమిటి నువ్వంటున్న ది ?

ఆడ గొంతుక :  గ్రహించలేవా ? నేను ప్రకృ తి మాతనురా  భడవా!

మగ గొంతుక : మాతా ,  నువ్వు కూడా నన్ను తప్పుపడుతున్నావా తల్లీ?   మానవజాతి  పురోభివృద్ధికి,  కల్యాణానికి . నేను చేసినవన్నీ  నేరాలంటావా? పారిశ్రామిక  విప్ల వంతో జీవన విధానాలను సులభంచేసాను. ఈ అభివృద్ధి  అంతటికీ నేను న్యాయ విచారణను ఎదుర్కోవాలా

ప్రకృతిమాత: అమాయకత్వాన్ని నటించకు. నన్ను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నించకు.అడవుల్ని నరికి పారేస్తున్నావ్  ? ఎప్పుడైనా ఒక చెట్టు నాటాలనుకొన్నావా?  నీకు పెట్రో లియ మ్  కావాలి. ఎంత అంటె  భూమిమీద దాని నిలవలు అంతరించి పోయేంత .  అంతగా దానిని వాడుతూ పరిసరాలను భారీగా  కలుషితం చేస్తున్నావ్.  ఇదేమి  అభివృద్ధి  ?

మగ గొంతుక: ( విసుక్కొం టూ ) అయితే  ఏం చేయ మంటా వ్  ? మళ్ళీ  ఎడ్ల బండి  తోలుకోనా ?

ప్రకృతి  మాత:  అంతే తప్పదు.  అసలు ఒక సమయం  వస్తుంది , అప్పుడు  నీకు   ఎడ్ల బండీ  కూడా వుండదు.

మగ గొంతుక : ఎందువల్లో  ..?

ప్రకృతి మాత: ఎందుకా ? ఈ పెట్రో లు, ఖనిజాల నిలువలు విచక్షణా రహితంగా మితిమీరి నువ్వు దోచేస్తూవుం టే . ఎంతకాలం వూం టాయనుకొటున్నావ్? వీటికి నువ్వ్ వారసుడువి.అందువల్ల జాగ్రత్తగా వాడుకొటూ నీతరువాతి సంతతికి ఆ వా రసత్వా న్ని అందచేయాలి .

మగ గొంతుక: నేనిప్పుడు ఆపని చేయటంలేదంటావా?

ప్రకృతి మాత: లేదు, చేయటం లేదు. నువ్వు అదేగాని చేస్తూ వుంటే నేనిక్కడకు రావలసిన అవసరమే లేదు .

మగ గొంతుక : కానీ ....

ప్రకృతిమాత: నిన్ను క్షమించే పనేలేదు.నీకు తగిన శాస్తి జరుగుతుంది .నీకు శిక్ష పడకతప్పదు. నిజానికి నీపై శిక్ష వేటు మొదలైంది. నాతో కలసి మెలసి నాలో ఒకడివిగా జీవించు. లేదా ఇప్పుడే చెపుతున్నా.. నీకు నాశనం తప్పదు. భూమ్మీద నామరూపాలులేకుండా పోతావ్.

మగ గొంతుక : మాతా నన్ను శపించకు. అమ్మా! నువ్వు నాతల్లివి. తల్లి, బిడ్డలను ..........

ప్రకృతి మాత: ( మాటకి అడ్డు వస్తూ ) అమ్మ అంటున్నవ్ ! కొడుకులా ప్రవర్తించు . ద్రోహిలా ప్రవర్తించకు. దోపిడీదారివి కాకు. తల్లిని చూసుకొనే విధానమిదేనా? జాగ్రత్త గా చూసుకోవాలి. అజాగ్రత్త కూడదు.అజాగ్రత్త ను సహిం చదు ఈ తల్లి. చెప్పినది చెవిని పెట్టవా,నిన్ను తుదముట్టించక మానను ,నాశనం అయిపోతావ్ ... నాశనం అయిపోతావ్... సర్వనాశనం అయిపోతావ్

మగ గొంతుక :(విచారంగా) ఓ.... నేనేంచేయాలిప్పుడు? అవును,అపరాధం అంతా నాదే ,నేను అపరాధిని మూర్ఖుణ్ని,నా జాతి ప్రాణుల నాశనానికి నేనే కారకుణ్ణి అవుతున్నా. అయ్యో ! అయ్య య్యో ! మనుష్య జాతి అంతరించి పోవా ల్సిందేనా?

( హృదయవిదారకంగా ఏడుస్తూ )

( మేధ , వివేక్ వేదిక మీదకు వస్తారు )

మేధ , వివేక్ : ( ఒకేసారి ) మన మనుష్యజాతి ఎల్లప్పటికీ వుంటుంది ...

మగ గొంతుక : ఎవరు? ఎవరు మీరు?

మేధ : నేను మేధ ని

వివేక్ : నన్ను వివేక్ అనిపిలుస్తారు, నేను వివేకాన్ని

మేధ , వివేక్ : ( ఒకేసారి) మేమిద్దరం ప్రకృతిమాత స్నేహితలం

మేధ : మనం ఎందుకు సంకటంలో పడ్డాం ?

వివేక్ : ఎందుకంటే మనం ప్రకృతి సమతుల్యతను చెదరగొట్టాం .

మేధ : చెట్లు నరికినప్పుడాల్లా నరికింత మేరకు మళ్ళీ మొక్కలను నాటుదాం ఇంకా చెప్పాలంటే అంతకంటె ఎక్కువ మొక్కలను నాటుదాం

వివేక్ : మన సహజవనరులను మనకు, బావితరాలకు కూడా సతతమూ లభించేలా వాడుకొందాం

మేధ : ప్రత్యా మ్నాయ ఇంధన వనరులను వాడుకొందాం .

వివేక్ : మన జనాభాని అదుపులో పెట్టుకొందాం .

రూపకంలోని పాత్రలన్నీ ఏక కంఠంతో ( మేధ, వివేక్, మగ గొంతుక తప్ప మిగిలినవారు )

వినలేదా అమ్మ హెచ్చరికను , ఇవాళో రెపో లేదా ఆమరునాడో అంతే .... మనజాతి అంతరించి పోవడం ఖాయం. ఎలా మనుగడను నిలుపుకొటాం

మేధ : ఆహెచ్చరికను , మీ ఆందోళను అర్ధంచేసుకోగలను. కానీ నేనూ వివేక్ మీకు మాట ఇస్తున్నాం అలా జరగకుండా చూసే పూచీ మాది.

వివేక్: భయపడకండి. అలా ఎన్నటికీ జరగదు. మేము అదా చేస్తూ , సహజవనురులను నిలకడగా వుంటూ వుండే విధాన సేకరిస్తాం, అప్పుడు మీరంతా సహజ పునరుత్పత్తితో విరాజిల్లుతూ వంటారు.

మేధ, వివేక, మనిషి : ప్ర కృ తి మాతా! నీతో మేము మమేకమై నీలో భాగంగా బతుకుతూ నివశిస్తాం , అలా నివసించడం నేర్చుకొంటామమ్మా! అమ్మా నేర్చుకొంటాం , నీకు మాటిస్తున్నామమ్మా ! మామాటమీద నిలబడతాం . సందేహించకమ్మా ఇదే మా వాగ్దానం

(తప్పట్ల మోత ) ( సంగీతం .......................................................................)

వ్యాఖ్యాత: మిత్రులారా విన్నారుకదా ఈ రేడి యో రూపకాన్ని. పరిస్థితులు నానాటికీ విషమిస్తున్నాయి. దీనికి తరుణోపాయం చూడడం మనందరి కర్తవ్యం . ప్ర భు త్వాలు, ఎదో చేయాలనీ, చేస్తారని ఎదురుచూడడం కాదు. ప్రతీ ప్రపంచ పౌరుడు సహజవనరులు తరిగిపోకుండా వుడేందుకు తనవంతు బాధ్యత తాను వహించాలి .

***

Dr. Chaganty krishnakumari

204 Sarada gopalan Apartment, St No: 8 Himaythnagar

Hyderabad 500029

Telangana